తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం,08.05.2024 పేజీలు : 08
Follow :



## రైతు నెత్తిన
# అకాల 'పిడుగు'

తెలంగాణలోని పలు జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పొద్దంతా భానుడి భగభగలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మంగళవారం అకాల వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి అమ్ముకొని నాలుగు పైసలు జమ చేసుకుందామనే సరికి అకాల వర్షం కురవడంతో రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యమును వెంట వెంటనే కొనుగోలు చేయడంతో పాటు వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధర తో కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

- చొప్పదండి(జనంసాక్షి):

# ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై...
## యువ ఇంజినీరు ఆత్మహత్య



**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి):**
ఆన్‌లైన్ గేమింగ్ మాయలో పడితే అంతా హాంఫట్. డబ్బుల ఆశ చూపి ఉన్నది మొత్తం ఊడ్చేస్తారు. ఇప్పుడు చాలా మంది గేమింగ్ వలలో చిక్కుకుని విలవిలా ్లడుతున్నారు. మోసపోయామని తెలిసే లోపే పూర్తిగా నష్టపోతున్నారు బాధితులు. లక్షల్లో నష్టపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో అలాంటి విషాద ఘటనే వెలుగుచూసింది. ఆన్‌లైన్ గేమ్స్ ప్రాణాలు తీస్తు న్నాయి.. లక్ కలిసి వస్తోందన్న భ్రమలో.. ఒక్కసారిగా డబ్బు వచ్చి పడాలన్న ఆశతో వాటికి బానిసలై ఆర్థికంగా దివాలా తీస్తున్నారు. ఆపై.. చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సరదాగా మొదలైన బెట్టింగ్ ఆట వ్యసనంగా మారి యువత జీవితాలను నాశనం చేస్తోంది. పదులు, వందలు, వేల నుంచి లక్షలకు చేరింది ఆన్‌లైన్ జూదం. ఫలితం.. అప్పుల పాలై ప్రాణాలు తీసుకుంటున్నారు యువకులు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా గంగాధరలోని మధురానగర్‌కు చెందిన నాగుల లక్ష్మణ్, లక్ష్మిల కుమారుడు పృథ్వీ(25) బీటెక్ పూర్తి చేశాడు. అనంతరం గతేడాది హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్ కంపెనీలో ఇంజనీర్‌గా ఉద్యోగం కూడా సంపాదించాడు. ఇదే సమయంలో నోయిడాకు వెళ్లాలని పృథ్వీని కంపెనీ సూచించింది. దీంతో రెండు నెలల క్రితం నోయిడాకు వెళ్లి అక్కడ ఒక గది అద్దెకు

మిగతా 2లో..

# నాయిూబ్రాహ్మణ ఐక్యవేదిక మద్దతు బిఆర్ఎస్ కే..

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్ బ్యూరో, మే 07 (జనం సాక్షి) :బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మంగళవారం రోజు తెలంగాణ నాయిూబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో తెలంగాణ నాయిూబ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులు పూర్తి మద్దతును ప్రకటించారు. మంగళవారం రోజు నగరంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోయినపల్లి వినోద్ కుమార్ ని కలిసి, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో నాయిూబ్రాహ్మణ ఐక్యవేదిక పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది..ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ... కరీంనగర్ లో కనబడుతున్న అభివృద్ధి అంతా నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు చేసిందేనని గత ఐదు సంవత్సరాలు బండి సంజయ్ ఎంపిగా ఉండి కూడ కేంద్రం నుండి ఒక్క రూపాయి తీసుకురాలేదని మతం పేరుతో యువకులను అయోమయానికి గురిచేశారని కానీ ఈసారి బండి సంజయ్ మాటలు నమ్మే పరిస్థితిలో ఈ నియోజకవర్గ ప్రజలు లేరన్నారు. అలాగే నాయిూబ్రాహ్మణులు ఉద్యమ సమయం నుండి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని బోయినపల్లి వినోద్ కుమార్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

# 'రూమ్ టు రీడ్' ద్వారా ఉల్లాసం.. విజ్ఞానం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి,మే 07(జనంసాక్షి) :**
వేసవి కాలంలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి రోజు ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలోని తన చాంబర్ లో రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టు రీడ్ సంస్థ ఐ.వి.ఆర్.ఎస్. ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో



రూపంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు వేసవి సెలవులలో పాఠశాలకు దూరం కాకుండా, చదువుకు దూరం కాకుండా ఇది ఎంతో దోహదపడు తుం దని, మంచి నీతి కథలు, చిన్న పిల్లల కథలు ప్రతి రోజు వినడం వల్ల వారి వ్యక్తి త్వ వికాసానికి సైతం చాలా పయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. రూమ్ 2 రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలని, ప్రతి రోజూ ఒక కొత్త కథ పిల్లలకు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,

మిగతా 2లో..



# ట్రాక్టర్ బోల్తా
## ఇద్దరు యువకులు దుర్మరణం

**మల్లాపూర్ (జనంసాక్షి)**
మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మామిడి తోట నుండి మోరము తరలిస్తుండగా హుస్సేన్ నగర్ శివారులో గల ఎస్ ఆర్ పి డి 29 కెనాల్ లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడిలో ముత్యంపేట గ్రామానికి చెందిన గుండా రాజేష్ (25) సంవత్సరాలు, హుస్సేన్ నగర్ కు చెందిన హైదర్ 17 సంవత్సరాలు చెందిన వారిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న రెండు గ్రామాల ప్రజలు శోక కంఠంలో మునిగిపోయారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం పంపినట్లు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.



## ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి

**కోనరావుపేట(జనంసాక్షి):** ప్రధాని మోదీతోనే దేశాబి ,వృద్ధి జరుగుతుందని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాలగర్ బాలాజీ అన్నారు. మంగళవారం బావు సాయి పేట గ్రామంలో నిర్వహించిన చాయ్ పై చర్చ కార్యక్రమంలో మాట్లాడుతూ"నాటి నరేంద్రుడు కలలు కన్నా స్వరాజ్యాన్ని నేటి నరేంద్రుడి సహకారంతో అభివృద్ధి పథకంలో దూసుకుపోతున్న భారత్,మహిళా సంక్షేమమే ధ్యేయంగా అన్నిరంగల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని 33% రిజర్వేషన్ కల్పించి అన్ని విభాగాల్లో మహిళలకు పెద్దపీట వేసింది ప్రధాని మోదీయేనని , గిరిజన యూనివర్సిటీ కూడా తెలంగాణకు తీసుకువచ్చి సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేసి బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడు మన నరేంద్ర మోడీ అని అన్నారు.కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భైరాగోని సురేష్, శక్తి ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, భూత అధ్యక్షులు సురేష్ రావు, కిట్టు స్వామి మరియు శంకర్, కొమురయ్య, శ్రీనివాస్ ,రాము నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## బీఆర్ఎస్‌కు మద్ధతుగా ప్రచారం



**కోనరావుపేట(జనంసాక్షి):**పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా మంగళవారం కోనరావుపేట మండలంలోని రామన్న పెట్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్ద బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి వీరి వెంట ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు బండ నరసయ్య, సంకినేని రామ్మోహన్ రావు , ఎంపీటీసీ మల్లేశం, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, మాజీ సర్పంచ్ సంతోష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది

**-కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి**

యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాక్షులు మారెల్లి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం 15,16,17,18,19వ డివిజన్‌లలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కార్మికులను, కార్మిక కుటుంబాలను కలుసుకుని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని గత పాలకులు అభివృద్ధిని మరిచి తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రులతోపాటు ఎమ్మెల్యేలందరం కలిసి కృషి చేస్తున్నామని జీ. రాజేష్, దేవనపల్లి చక్రపాణి, ఆకుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**



పెద్దపల్లి,మే 07(జనంసాక్షి) : జూలపల్లి మండలంలోని వడుకాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాల శివారులో జరిగే ఉపాధి హామీ పనుల కూలీల వద్దకు మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పెద్దపెల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్., ఓటును అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు హామీ ఇచ్చిన అమలు గాని 420 హామీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసే ప్రతి తప్పును ఎండగట్టి ప్రశ్నించే గొంతుకగా మన కొప్పుల ఈశ్వర్ అన్న ని ఆశీర్వదించి, పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి మీ ఆదరాభిమానాలు చూపించాలని, గ్రామస్తులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మం డల వైస్ ఎంపీపీ మొగురం రమేష్, కుమ్మరి కుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు చుక్కరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నం రమేష్, నాయకులు అడప లక్ష్మణ్, ఎర్రోళ్ల రాములు, రేచవేని మల్లయ్య, దుగ్యాల వెంకట్రావు,కటికిరెడ్డి తిరుపతి, మంద స్వామి, బడుగు ఈశ్వర్, మల్లెత్తుల మహెందర్, మల్లెత్తుల భూమయ్య, బడుగు రమేష్, మల్లెత్తుల రాజయ్య, మచ్చ యాదగిరి, పల్లె ప్రసాద్, కొమ్మ సతీష్, పసుపునూటి రమణ, రేచవేని సతీష్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

**మల్లాపూర్ (జనంసాక్షి):** .మండలంలోని సాతారం గ్రామంలో మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతవేణి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేసిన ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ అందజేస్తూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని వారి కోరారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల మురళి, దావతి ముత్యం, ఎర్ర నరేష్ , అశోక్ వేములవాడ ఆశాలు, గడ్డం లింగారెడ్డి , బడే రవి, నవీన్ , తదితరులు పాల్గొన్నారు .

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

వీణవంక మే 7 (జనం సాక్షి)వీణవంక మండలంలోని వల్బపూర్ గ్రామానికి చెందిన పోతరాజు పోచాలు. 45 సంవత్సరాలు తనకున్న వ్యవసాయ భూమిలోఈ సీజన్లో మొక్కజొన్న మరియు వరి పంట సాగు చేయగా వ్యవసాయ పంటలకు నీరు సరిగా అందక పంట ఎండిపోయిందని తనకు తెలిసిన వారి బంధువుల వద్ద వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు తెచ్చినానని అట్టి అప్పులు ఎలా తీర్చాలని జీవితంపై విరక్తి చెంది ఇదే నెల ఒకటవ తేదీ రాత్రి 7 గంటలకు గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు చికిత్స గురించి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందాడు.మృతుని భార్య పోతరాజు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు

## ప్రజా నాయకుడు వినోద్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

**రుద్రంగి మే 07( జనంసాక్షి )**

ప్రజా గొంతుక కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన్పల్లి వినోద్ అన్నను ను భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం వారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఎంపీపీ గంగం సరూప రాణి మహేష్, సస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ లు మాట్లాడుతూ...పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు నిలదీసే నాయకుడు మన వినోద్ అన్నా అని వినోద్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, నాయకులు గంగ మహేష్, కంటే రెడ్డి, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, పుదరీ శ్రీనివాస్, దెయ్యాల నారాయణ, దయ్యాల పెద్దలు, ఉప్పులూటి గణేష్, గెస్ కంటి కొండయ్య, ఈర్ణం రాజేశం, సింగారపు రెడ్డి, కాదాస్ లక్ష్మణ్, ఎండి బాబా, బందెల ప్రదీప్, మేదరి గంగాధర్ బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మే 8 లోగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య**



**పెద్దపల్లి,మే 07(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ క్రింద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు మే - 8 లోగా వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య తెలి పారు.పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మంగళవారం పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోనీ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దపల్లి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 8 లోపు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి) : పట్టణములోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2002-2003 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు కలిసి విద్యా బుద్ధులు నేర్పిన కరస్పాండెంట్ పడాల యాదగిరి, హెచ్ఎం రత్నాకర్, ఉపాధ్యాయులు నర్సింహరెడ్డి, చదువు వెంకటరెడ్డి, సమ్మయ్య, అశోక్, తిరుపతి, రాములు, సంతోష్ రెడ్డి, మాయుర్, లక్ష్మీలను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదల కృషితో పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో వివిధ రంగాలలో ఉన్నత స్థానాలను పొంది ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, అడ్వకేట్స్‌గా, ఉన్నత పదవులలో, వ్యాపారులుగా స్థిరపడి సమాజంలో మంచి గుర్తింపు పొందినందుకుగాను చాలా ఆనందంగా ఉందన్నారు. ఆనంతరం పూర్వ విద్యార్థులతో కలిసి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జూనుమాల రవికుమార్, నీలం సురేష్ చిలుముల వెంకటస్వామి, పడాల రాధిక, మేడుదుల రజిత, యాదలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక మద్దతు బిఆర్ఎస్ కే..

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... బోయినపల్లి వినోద్ కుమార్ ఒక మేధావిగా తెలంగాణలో ఉన్న ప్రతి సమస్య మీద అవగా హన ఉన్న నాయకుడిగా కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, నగర కోశాధికారి శ్రీరాముల రమేష్ , జిల్లా నాయకుల నాగవెల్లి లక్ష్మణ్, సముద్రాల మదు, కళ్యాణం శ్రీనివాస్, గర్శకుర్తి విద్యాసాగర్, కొత్వాల అశోక్, గుంజపడుగు పవన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై... యువ ఇంజినీరు ఆత్మహత్య

తీసుకొని ఉద్యోగం చేయడం ప్రారంభించాడు. అయితే ఇదే సమయంలో పృథ్వీ ఆన్‌లైన్ గేమ్స్‌కు ఆకర్షితు డయ్యాడు. ఆన్‌లైన్‌లో పరిచయమైన ముగ్గురు వ్యక్తులు పృథ్వీని ఆన్‌లైన్ జూదంలోకి దింపారు. దీంతో డబ్బులు కావాల్సి రావడంతో స్నేహితుల వద్ద ఏకంగా రూ. 12 లక్షలు అప్పు చేశాడు. ఆ మొత్తం కాస్త కేవలం నాలుగు రోజుల్లోనే పోగొట్టుకున్నాడు. దీంతో తీసుకున్న అప్పును ఎలా చెల్లించాలో తెలియని పరిస్థితుల్లోకి వెళ్లాడు. ఈ క్రమంలోనే తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన పృథ్వీ.. 15 రోజులుగా ఉద్యోగానికి వెళ్లకుండా గదిలోనే ఉన్నాడు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి గదిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రంగంలోకి దిగిన నోయిడా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇక విషయం తెలుసుకున్న పృథ్వీ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## 'రూమ్ టు రీడ్' ద్వారా ఉల్లాసం.. విజ్ఞానం

రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి**

ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఈవీఎం యంత్రాలలో కొన్ని యంత్రాలు మరమ్మత్తులకు గురి కావడంతో రిజర్వ్ యంత్రాలను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని తెలిపారు.భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉండాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు నుంచి కొంతమేర మరమ్మత్తుకు గురైన యంత్రాలు భర్తీ చేయడంతో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని, 10 బ్యాలెట్ యూనిట్లు 12 కంట్రోల్ యూనిట్లు, 5 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా ధర్మపురి రిజర్వ్ పూల్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేసూడే

### సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, మే 07, (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారం టీలను కచ్చితంగా మేము అమలు చేసూడే మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మోజార్టీతో గెలిపించాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఉపాధి హామీ కూలీలను స్వయంగా కలిసి ఓట్లు అభ్యర్థించారు. కొందరు కూలీలు గృహజ్యోతి పథకం క్రింద మహిళలకు 2500 పెన్షన్ ఇస్తామని ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఉచిత విద్యుత్ జీరో బిల్లు అన్నారు మాకు జీరో బిల్లు రావటం లేదని కొందరు మహిళలు కేకే మహేందర్‌రెడ్డితో వాపోయారు. 500 రూపాయల గ్యాస్ పథకం మాకు ఇంకా రావడం లేదని కొందరు మహిళలు అయనతో గుర్తు చేయగా ఎన్నికల కోడ్ వల్ల ఆరు గ్యారెంటీలు కొందరికి అంద లేదని ఎన్నికల అనంతరం కచ్చితంగా జూన్ నెలలో అమలు చేసి తీరుతామని కేకే మహేందర్‌రెడ్డి మహిళలకు నచ్చజెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం బాగానే ఉందని ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డికి కొందరు మహిళలు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు భూమిరెడ్డి, పరశురాములు, పొన్నాల తిరుపతిరెడ్డి, నాయకులు పొన్నాల అంజిరెడ్డి, మల్లారెడ్డి, వద్నాల బాలయ్య, కంకణాల శ్రీనివాస్, గోట్టెపల్లి రాజయ్య, పండాల నరేష్‌రెడ్డి, మల్లేశం, మామిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## గుండారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**ఎల్లారెడ్డిపేట, మే 07, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండ లంలోని గుండారం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ రాజునాయక్, మాజీ ఎంపిటిసి రాజేందర్, భాస్కర్ జాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేరారు. గుండారం గ్రామానికి చెందిన నలుగురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు రఫీక్, మల్లేశం, బండారి బాల్‌రెడ్డి, మహబూబ్, మునీసింగ్ నాయక్, మూడవత్ తిరుపతి నాయక్, భూక్య ప్రశాంత్ నాయక్, గుగులోతు ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## సింగారం ఉర్సు ఉత్సవాలకు రావాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షబ్బీర్ అలీకి ఆహ్వానం



**ఎల్లారెడ్డిపేట, మే 07, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో గల దుర్వేషావలి దర్గా ఉత్సవాలకు రావాలని మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రభుత్వ ముఖ్య సలహదారులు షబ్బీర్ అలీని కామారెడ్డిలో నిర్వహకులు షేక్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లిం కమిటీ సోదరులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు షేక్ అజీజ్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిన ఉర్సు ఉత్సవాలలో భాగంగా కవ్వాలి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని అన్నారు. మన రాజన్నసిరిసిల్ల జిల్లా నుండి చాలమంది భక్తులు ప్రతి సంవత్సరం తమ మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు రెండు రోజుల పాటు హాజరవుతారన్నారు. భక్తులందరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. 15వ తేదిన రాత్రి 8గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహేబ్, మసీద్ కమిటి ఉపాధ్యక్షులు సయ్యద్ లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫజల్ పాల్గొన్నారు.

## కొత్తగా రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం

**గోదావరిఖని, మే 7, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని 424 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది అతిథి అధ్యాపకులు గత పది సంవత్సరాల నుంచి చాలిచాలని జీతాలతో బతుకులు ఈడిన్నారు.కొత్తగా రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో నెలకు రూ.42వేల వేతనం ఇస్తామని వాగ్దానం చేసింది.సుప్రీం కోర్టు,హైకోర్టులు సైతం అతిథి అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, మినిమమ్ టైం స్కేలు (ఎంటీఎస్) కల్పించాలని పలు కేసుల్లో తీర్పునిచ్చారు .కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అమలు చేయడంలేదు.డిసెంబర్ నుంచి మార్చి వరకు ఇంకా వేతనాలు రాలేదు.12 నెలల వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో అతిథి అధ్యాపకుల కుటుంబాలు వీధినపడే అవకాశం ఉంది.తక్షణమే అతిథి అధ్యాపకుల సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని అధ్యాపకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.కాంట్రాక్టు టీఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీరించినట్టుగా గెస్ట్ లెక్చ క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు.

## స్మైల్ ప్లీజ్.. ప్రపంచ నవ్వుల దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, మే 7, (జనంసాక్షి) :** ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'హాస్య వల్లరి' అలరించింది. పలువురు మాట్లాడుతూ నిత్య జీవితంలో హాస్యం ప్రాధాన్యతను వివరించారు. హాస్యం కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగాతో సమానమని డాక్టర్ మదన్ కటారియా ఈ నవ్వుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం ప్రారంభించారన్నారు. తెలంగాణలో పూర్తిస్థాయి లాఫింగ్ క్లబ్ గా ఆవిర్భవించిన స్మైల్ ప్లీజ్, కరోనా కాలంలో ఇంటికే పరిమితమైన ఎందరికో ఆహ్లాదాన్ని, ఆటవిడుపును కలిగించిందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ లాఫింగ్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని, అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు పక్షాల బాధ్యులు తానిపర్తి గోపాల్ రావు, దయానంద్‌గాంధీ, పీఎస్ అమరేందర్, సిహెచ్ ఉపేందర్, సంస్థ ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, మొగరం గట్టయ్య, మూల శంకర్, కుమార్ పటేల్, దేవి లక్ష్మీ నర్సయ్య, నిట్టూరి రాజు, వై. లెనిన్, మేజిక్ హరి, టి.వేణు, తిప్పబత్తిని అంజిబాబు, చంద్రశేఖర్, పోషం, సత్యనారాయణ హాజరై స్టాండప్ కామెడీ, స్కిట్స్‌తో అలరించారు.

## పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం



### గడ్డం వంశీ గెలుపు ఖరారు అయిపోయింది

### రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, మే 7, (జనంసాక్షి) :** పాలకుర్తి, బసంతనగర్ గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా వారి గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను.. గ్రామాల ప్రజలను కలుస్తూ మే 13వ తేదిన కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ కోరారు. పాలకుర్తి లిఫ్ట్ ఈరిగేషన్, పత్తిపాక రిజర్వేషన్, కుక్కలాగూడూర్, బండలవాగు కోసం 350 కోట్లతో అభివృద్ధి చేస్తామని రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని అదేకాకుండా ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు..- ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం. వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం..- స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం..- తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం.- ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ..- ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదు..- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వందరోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం..- రోజువారి కూలీ 400కు పెంచుతాం..- మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగాతెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల నాయకులు ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ బలపర్చిన

### అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి



**గోదావరిఖని, మే 7, (జనంసాక్షి) :** 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ బలపర్చిన గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ చీఫ్ క్యాంపెనింగ్ కో-ఆర్డినేటర్, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా పెద్దపల్లి పార్లిమెంట్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి బడుగు బలహీన వర్గాలను మోసం చేసే బీజేపీ రిజర్వేషన్లను తీసేసి మను ధర్మాన్ని తీసుకురావాలని చూస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, 10 ఏండ్లుగా కనీస వేతన పెంచలేదని, అనేక జీఓలను గెజిట్ కాకుండా దాసి పెట్టారని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చేయలేదన్నారు. ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు వడేపల్లి దాస్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్, ఆర్‌జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు ఉయ్యాల కుమారస్వామి, ఆంజనేయులు, నయీం పాషా, నవీన్ కుమార్, సత్యనారాయణ, గడ్డం వెంకటేశ్వర్లు, పుట్ట రమేష్, జనగామ రాజేశం, తాటి రాజయ్య, కత్రో జు మోహన్, మల్లయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అబద్ధాల ఆరు గ్యారెంటీలు అమలుపై నాయకులను నిలదీయాలి

## అధికారం కోసమే పథకాలను అమలు చేస్తామంటాండ్లు
## ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు పెట్టిన కేసీఆర్
## అభివృద్ధిని ఆకాంక్షించే కొప్పుల ఈశ్వర్ ను ఆదరించాలి
## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**ముత్తారం (జనంసాక్షి )**నాటి తరం నుండి నేటితరం వరకు అబద్ధాలు చెప్పి మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. మంగళవారం రోజున ముత్తారం మండలం మైదబండ గ్రామంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేశారని, మహలక్ష్మి పేరున నెలకు రూ. 2500ఇస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికైనా అందించారా అని ఆయన [illegible] తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ప్రజాసేవ, అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వర్ ను ప్రజలు ఆశీర్వించి ఓటు ద్వారా ఆదరించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, ఏ ఆర్ ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు పొన్నం విజయ, ఎస్సి సేల్ గ్రామశాఖ అధ్యక్షుడు లద్నూరి సమ్మయ్య ,బియ్యని రాజు, ఎర్రం రాజు, కండె రమేష్, ఎర్రం మహేందర్, బియ్యని రమేష్, బియ్యని పోషమల్లు, పందుల శంకరయ్య, రాజయ్య, కిన్నెరా రమేష్, ఆటలా శ్రీకాంత్, ఎర్రం శ్యామ్, ఎర్రం రాజేందర్,జంగ ప్రకాష్ రెడ్డి, ఎర్రం సదానందం తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి ఎన్ డి కూటమి అభ్యర్థులను ఓడించండి

## సిపిఐ (ఎంఎల్) పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు బి. అశోక్



**యైటింక్లయిన్ కాలని మే 07 (జనంసాక్షి)** : మతోన్మాద బిజె పి, ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు బి అశోక్ కోరారు. మంగళవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతు దేశంలో 13వ తారీకు పార్లమెంటుకు ఎన్నికల జరగబోతున్నాయని ఈ ఎన్నికల్లో ఎన్డీఏ, ఆర్ఎస్ఎస్ బిజెపి కూటమి ఒకవైపు ఇండియా కూటమి మరోవైపు నోటిలో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని దివాలదించారని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీలాంటి బడా నేతలకు దేశాన్ని కట్టబెట్టే కుట్ర చేస్తున్నాడు. దేశంలో అన్ని రంగాలపై పెత్తనం చలాయించాలని చూస్తున్నాడన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో మహిళలపై ఆత్యాచారాలు, హత్యలు, క్రైస్తవులపై, ముస్లింలపై, దళితులపై దాడులు పెరిగాయన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఉద్యమకారులను జైల్లో బంధిస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో ఈ ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ బిజెపి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించి దేశాన్ని రక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరుగురాళ్ల గట్టయ్య, డి. లక్ష్మి, జలపతి, నాయక్, కుమారి, గుడిసెల రాయమల్లు, సుగుణ, మల్లేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం,మే07(జనం సాక్షి):**ఎండ తీవ్రత ఎకువగా ఉండి ఎండకు ఉపాధి కూలీలు దాహనికి అల్లాడుతుంటే ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు సేవాభావంతో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడారు. వేసవి కాలంలో మేలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామంలోని ఉపాధి కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండాలని కోరుకుంటూ వేసవి దాహం తీర్చేందుకు తమ వంతు సహాయముగా చల్ల ప్యాకెట్లను అందజేసినట్లు తిరుపతి గౌడ్ తెలిపారు. మండల బీసీ సెల్ అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కనుకర శంకర్, నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, మాతంగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో విజయం దిశగా కాంగ్రెస్



**రుద్రంగి మే 07 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులువిలేకరుల తో మాట్లాడు తూ ...కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.వేములవాడ ఎం. ఎల్. ఏ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీగా రాజేందర్ రావు ను గెలిపిస్తే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, , ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, పూధరి మహిపాల్,ఎర్రం అరవింద్, హీరోజీ,దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, దుబ్బాక గంగాధర్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్, దాసరి గంగరాజం , పరంధాములు, ఎర్రం ద్యావల దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం.




**వీణవంక మే 7 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల కేంద్రం లో ఉపాధి హామీ కూలీల వద్ద కు వెళ్లి ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి సాహెబ్ హుస్సేన్.మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న పథకాల అమలు చేస్తున్న 6గ్యారంటీ లకు 4 పథకాలను అమలు పరిచిన విధానని ఉపాధి హామీ కూలీల కు వివరించారు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అమలు చేయబోయే గ్యారంటీ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసి సునీల్.ఎండి రజాక్.ఓరెం శ్రీనివాస్.భాస్కర్. అఖిల్.దసరాపు రమేష్.రాజేష్.వెంకటేష్. తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ పాత సత్యం



**జమ్మికుంట, మే 7 (జనం సాక్షి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాత సత్యం తో పాటు మాజీ వార్డు సభ్యులు పాత సమ్మయ్య, పాత భాస్కర్, పాత రాజశేఖర్, విజయగిరి విజయ్ లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ప్రణవ్ బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాత సత్యం మాట్లాడుతూ తాను 1995-2001 వరకు ధర్మారం సర్పంచ్ గా పనిచేశానని, 1999 లో ఉత్తమ గ్రామ పంచాయతీ, 2000 సంవత్సరం లో అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నానని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాను చెప్పారు.ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీం, మేడి మహేందర్, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఇంటింటి ప్రచారం



**శంకరపట్నం,మే07(జనం సాక్షి):**కొత్తగట్టు గ్రామం లో ఇంటింటి ప్రచారం ఓటర్ స్లిప్స్ కరపత్రాలు పంపిణీ ముఖ్యతిథిగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పెట్టిన సంక్షేమ పథకాలు గురుంచి వివరించడం జరిగింది. బిజేపి పార్లమెంట్ అభ్యర్థి బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బండి సంజయ్ కుమార్ అత్యదిక మెజార్టీ తో గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బిజేపి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పథకాలు ఉచిత రేషన్ బియ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, వీధి దీపాలు,చెత్త సేకరణ, గ్రామీణ ఉపాధి హామీ,సి సి రోడ్లు,రైతు వేదిక ,నర్సరీ లోమన భారతదేశం బాగుపడాలంటే అది కేవల ము మోడీ వలనే బండి సంజయ్ కుమార్ కి అందరమూ భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేద్దాం మోడీ కి మూడోసారి ప్రధానమంత్రి చేద్దాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజేపి మండల ఉపాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జి సుధాగొని శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు కారెం ఆదిరెడ్డి, రామగిరి, సంపత్, కిసాన్ మొర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమెంతల ఇంద్రా సేన రెడ్డీ, మడుగులా వెంకట్ రెడ్డి, బోడ అనీల్, ఎక్కపల్లి భిక్షపతి, మునిగంటి శ్రీనివాస్, మాడ సుధాకర్ రెడ్డి, తీగల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుడికి పదివేల రూపాయలు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న బొంకూరి మునిందర్ అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారాల నిమిత్తం మున్సిపల్ కార్యాలయం నుండి పదివేల రూపాయలను చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అందజేశారు. ఈ కార్య

## కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంగళవారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ



మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మండల కన్వీనర్ బోయిని రాజమల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆరో వార్డులో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిం చాలని ప్రచారం నిర్వహిం చారు. గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఏవైతే హామీలు ఇచ్చారో ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదు . హామీలు ఇచ్చి



అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రె వెంకట్ స్వామి ,ఆరేపల్లి రాకేష్ ,నాతరి కాలి చరణ్, కల్వల రాజు, సురేందర్ ,భుష్పాక సాయికుమార్, కల్వల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో భారీ వర్షం

### రైతులకు తప్పని తిప్పలు

### ఐకెపి సెంటర్లలో వరి ధాన్యం



**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలో భారీ వర్షం పడడంతో, రైతులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈదురు గాలులతో వీచిన వర్షంతో కొన్ని ప్రాంతాలలో చెట్ల కొమ్మలు విరిగి నేలపాలయ్యాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కాకముందే ఐకెపి సెంటర్లలో తడిచి ముద్దయ్యాయి. అకాల వర్షంతో మండలంలోని మామిడి తోటలతో పాటు ఇతర పంటలకు నష్టం జరిగినట్లు తెలుస్తోంది. కరెంటు వైర్లు ఒకదానికొకటి తాకి, మంటలు చెలరేగి కరెంటుకు తీవ్ర అంతరాయాన్ని కలిగించాయి. అకాల వర్షంతో రైతులు పండించిన పంట కోయకముందే నష్టం జరిగే పరిస్థితులు ఉన్నాయి. అకాల వర్షంతో భారీ ఈదురు గాలులతో వీచిన గాలులతో రేకుల షెడ్లు కూడా అక్కడక్కడ ధ్వంసం అయ్యాయని పలువురు పేర్కొన్నారు. అకాల వర్షం తో నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్,మే 07 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ



రావు అన్నారు. మంగళ వారం మండలంలోని సుద్దాల, రేగడిమద్దికుంట, రామునిపల్లి గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రాన్ని అద్దం తునకల మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక దామోదర్ రావు, చిలుక సతీష్, మిస సత్యనారాయణ, గుజ్జవిజయ్ రావు, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి రాజిరెడ్డి,కొమురయ్య, సాయి, శ్రీకాంత్, సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గట్టపల్లి మురళీధర్ రావుకు ఘన నివాళులు

### మురళీధర్ రావు బడుగు బలహీన వర్గాల నేత

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు

సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) : గట్టపల్లి మురళీధర్ రావు బడుగు బలహీన వర్గాల నేతగా గుర్తింపు పొందారని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని గట్టుపల్లి గ్రామంలో దివంగత గట్టేపల్లి మురళీధర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం గడిచిన సందంర్భాన్ని పురస్కరించుకొని మురళీధర్ రావు చిత్రపటానికి కుటుంబ సభ్యులతో పాటు, పలువురు పూలమాలలు



వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలన నుండి వెట్టి చాకిరి కి గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి విముక్తి కలిగించిన ఏకైక నాయకుడు గట్టేపల్లి మురళీధర్ రావు అని కొనియాడారు. గట్టేపల్లి మురళీధర్ రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్, తో పాటు కుటుంబ సభ్యులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్సహకారసంఘాన్ని సందర్శించిన రిటైర్డ్ నాబార్డ్ చీఫ్ రవీంద్ర

**సుల్తానాబాద్,మే 07 (జనం సాక్షి) :** మున్సిపల్ పరిధి లోని సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘాన్ని మంగళవారం నాబార్డ్ రిటైర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర సందర్శించారు. నాబార్డ్ సిడిఎఫ్ నిధులు వినియోగంపై అడిగి తెలుసు కున్నారు. సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘ



సేవలు, పలు వ్యాపారాలు, చేస్తూ సంఘ సభ్యులకు అన్ని రకాల సేవలు చేస్తున్నందుకు గాను, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్ తో పాటు, డైరెక్టర్లను, సిబ్బందిని అభినందించారు. సంఘ సభ్యులు తీసుకున్నటువంటి రుణాలను రికవరీ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, బ్యాంకు సూపర్వైజర్ సాగర్ రెడ్డి, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, సహకార సంఘ సిబ్బంది ప్రవీణ్, శ్యామ్, కుమార్, సంధ్య, సరిత, జయంతి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బస్టాండ్ లో ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ శరత్ రావు

**ముస్తాబాద్ మే 7 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో బస్టాండ్ లోబస్సులు వస్తున్నాయ లేదా మహిళలను అడిగి తెలుసుకుని మాట్లాడుతున్న ఎంపీపీ జనగామ శరత్ రావు కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన ఎంపీపీ జనగామ శరత్ రావు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి గూడూరు భరత్ రాసమును సంతోష్ రావు, చుక్క రమేష్ రెడ్డి, చెవుల మల్లేష్ యాదవ్,కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**శంకరపట్నం, మే07(జనం సాక్షి):**అప్పుల బాధతో ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మంగళవారం



మృతి చెందిన ఘటన శంకరపట్నం మండలం అంబాల్ పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అంబాల్ పూర్ గ్రామానికి చెందిన గొల్లెన సమ్మయ్య (53) అనే వ్యక్తి ఆ గ్రామంలో నూతనంగా ఓ ఇల్లును నిర్మాణం చేసుకుంటున్నాడు ఇల్లు నిర్మాణ క్రమంలో అప్పులు తీసుకువచ్చిన సమ మ్మయ్య, ఇల్లు నిర్మాణానికి చేసిన అప్పులు చెల్లించే మార్గం లేక మనస్థాపానికి చెంది. మే 6న పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మారెడ్డి సమ్మయ్య మృతితో అంబాలాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.